దళిత బంధు సాధనకు మద్దతివ్వండి

- కేటీఆర్‌కు వినతి పత్రం అందజేత

వినతిపత్రం అందజేస్తున్న మహేశ్

ములుగు రూరల్, ఏప్రిల్ 5 : దళిత బంధు సాధన కోసం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేశ్ శుక్రవారం కరీంనగర్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ కరీంనగర్‌లో పర్యటిస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు కేటీఆర్‌ను దళిత బంధు సాధన సమితి నాయకులతో కలిసి పోరాటానికి మద్దతు తెలపాలని కోరినట్లు తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా 2వ విడత దళిత బంధు లబ్ధిదారులతో కలిసి పోరాడుతామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, బాలనర్సు, పరశురాములు, శంకర్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

- పార్టీ మారేది లేదు
- ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 : ప్రజా క్షేత్రంలోనే కొనసాగుతూ వారి అవసరాలను బట్టి ప్రజా గొంతుకనవుతానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు అన్నారు. మండల కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను పార్టీ మారుతానని వచ్చే వదంతులు అవాస్తమని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. కొంత మంది పాత వీడియోలను బయటకు తీసి తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గత ఏడాది తన పెద్దనాన్న చనిపోయినపుడు కడియం శ్రీహరితో ఉన్న వీడియోను కొంతమంది కావాలని ట్రోల్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజలు ప్రతిపక్షంలో కొనసాగేందుకు అవకాశం ఇచ్చారని, ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ముందుకు సాగుతానన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, వెంటనే కొనుగోలు చేసి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ రైతులకు చెల్లించాలన్నారు. తనకు పదవుల కన్నా ప్రజలే ముఖ్యమన్నారు. తనపై వచ్చే వదంతులను ప్రజలు నమ్మొద్దని లక్ష్మీ నర్సింహారావు సూచించారు.

అదనపు కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ సభ్యుల వినతి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 5 : పెండింగ్ స్కాలర్‌షిప్పులు, మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ స్కూళ్లు, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, సంక్షేమ వసతి గృహాల అధికారులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం అప్పులు చేసి పెడుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి కమలాకర్, వంశీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్ : నివాళులర్పిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

ములుగు రూరల్ : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు
- హాజరైన భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్‌ఖరే, ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్/మంగపేట/కృష్ణకాలనీ/మహదేవపూర్/ఏటూరునాగారం/గణపురం, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా జరిగాయి. భూపాలపల్లి సమీకృత కలెక్టరేట్‌లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్‌ఖరే, ములుగు సంక్షేమ భవనంలో అదనపు కలెక్టర్ శ్రీజ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. సమాజంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించినవారమవుతామన్నారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమన్నారు. చిన్న వయస్సులో మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలను పొందారని, భారతదేశంలో హరిత విప్లవం, వ్యవసాయ ఆధునీకరణ కోసం కృషిచేశారని తెలిపారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు సూచించారు. బాలికల విద్యను సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించడమే కాకుండా మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేసిన మహనీయుడని కొనియాడారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ టీ రాజేశ్వర్ జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డీఆర్డీవో నరేశ్, డీపీవో నారాయణ రావు, ములుగు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ డీ స్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సంకటి సదానందం పటేల్, సిబ్బంది వెంకటేశ్వర్లు, సాయిలు, కార్తీక్, ప్రవీణ్, రాధాకృష్ణ, ప్రశాంత్, రమ, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేశ్‌కుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు. మంగపేటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఆల్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం స్వామి, దీకొండ కాంతారావు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఏజెన్సీ దళిత సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగెర్ల రాజరత్నం, గుగ్గిళ్ల సురేశ్, దాసరి వెంకటేశ్, మహదేవపూర్ మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేశ్, జీపీ కార్యదర్శి సమ్మయ్య, ఎమ్మార్పీఎస్, దళిత ప్రజా సంఘాల నాయకులు లింగాల రామయ్య, తూడిచర్ల దుర్గయ్య, మేరుగు లక్ష్మణ్, లింగాల సమయ్య, యాదవ సంఘం నాయకుడు పిడుగు బాపు, బీఆర్ఎస్ నాయకుడు తారా చందు పాల్గొన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఏపీవో వసంతరావు, ఎస్వో రాజ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, అకౌంట్స్ అసిస్టెంట్ మేనేజర్ నర్సింహ, జియాలజిస్టు ఆలం కిశోర్ పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి చీఫ్ ఇంజినీర్ ప్రకాశ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, ఇంజినీర్లు, అడ్మినిస్ట్రేటివ్ పీవీవీ మురళీమోహన్, ఎస్ఈసీహెచ్‌పీజే రామకృష్ణ, రామ్ ముత్యాల రావు, ఎస్ఈ సివిల్ ఇంజినీర్స్ రఘుపతి, రవీందర్‌నాయక్, సంతోష్, చందన్ సింగ్ పాల్గొన్నారు.

ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సీఐ, ఎస్సైలు

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

- చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్

గణపురం, ఏప్రిల్ 5: రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సీఐ మల్లేశ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుంచి శివారు కొత్తపల్లి వరకు ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలందరూ నియమావళి పాటించాలన్నారు. గ్రామాల్లో ఏమైనా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం పర్యవేక్షిస్తాయని, పోలీస్ సిబ్బంది కూంబింగ్ నిర్వహిస్తారన్నారు. అక్రమంగా మద్యం నిల్వలు ఉన్నా, గుడుంబా ఉత్పత్తి చేసి విక్రయించినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేశ్ బాబు, పోలీస్ సిబ్బంది సందీప్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

గుమ్మడిదొడ్డి శివారులో గుంతలు పడిన రహదారి

దెబ్బతిన్న జాతీయ రహదారి

- పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని అధికారులు

వాజేడు, ఏప్రిల్ 5 : మండలం పరిధిలో హైదరాబాద్ నుంచి భూపాలపట్నం వెళ్లే 163 జాతీయ రహదారి పలు చోట్ల దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. చీకుపల్లి ఇసుక వాగు ముందు, చీకుపల్లి శివారు, గుమ్మడిదొడ్డి, సుందరయ్యకాలనీ, దూలపురం, పాయబట్ల ప్రాంతాల్లో రహదారి దెబ్బతిని నెలలు గడుస్తున్నది. ఛత్తీస్‌గఢ్‌తోపాటు మండలంలోని వివిధ ప్రాంతాలకు వందలాది వాహనాలు ఈ రహదారిపైనే వెళ్తుంటాయి. రహదారి దెబ్బతిని ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారని వాహనదారులు వాపోతున్నారు. ఇకనైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

గొత్తికోయగూడెంను సందర్శించిన డీఎంహెచ్‌వో

గోవిందరావుపేట, ఏప్రిల్ 5 : గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొత్తికోయగూడెంను స్థానిక డాక్టర్ అనూషతో కలిసి డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య సందర్శించారు. 20 మందికి మలేరియా, 24 మందికి సికిల్ సెల్ డిసీజ్ స్క్రీనింగ్ నిర్వహించగా ఇద్దరు చిన్నారులు వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. అనంతరం వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గూడెం వాసులు పాల్గొన్నారు.

గొత్తికోయ చిన్నారికి పరీక్ష చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

కాళేశ్వరం ఈవోగా మారుతి బాధ్యతలు

కాళేశ్వరం, ఏప్రిల్ 5 : కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయం కార్యనిర్వహణ అధికారిగా ఏ మారుతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ పని చేసిన ఈవో మహేశ్ రేగొండ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఈవోగా బదిలీపై వెళ్లారు.

నేడు పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 5: లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులు కేటాయించిన పీవో, ఏపీవోలు ఈ నెల 6న జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న నిర్వహించిన తరగతులకు గైర్హాజరైన 22 మంది సిబ్బంది తప్పక ఈ శిక్షణకు హాజరుకావాలని ఆదేశించారు. ఉదయం 10 గంటలకు శిక్షణ కేంద్రానికి చేరుకోవాలని, హాజరైన సిబ్బంది వివరాలు మేనేజ్‌మెంట్ నోడల్ అధికారులు అందజేయాలన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సుధీర్‌యాదవ్

ములుగు రూరల్, ఏప్రిల్ 5 : ప్రస్తుతం ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో వివిధ పనుల నిమిత్తం ములుగు జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం బస్టాండ్ ఆవరణలో సుధీర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రయాణికులతో పాటు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు చింత రాజు, గణేశ్, రాజు, కార్తీక్, ఆటో యూనియన్ నాయకులు లాల రాజు, సురేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 : స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని, ఎజెండా అంశాలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

10 లీటర్ల గుడుంబా స్వాధీనం

పానకం పారబోస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మంగపేట మండలం బోరు నర్సాపూర్‌లో నాటు సారా తయారీదారుల ఇండ్లపై దాడులు నిర్వహించినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. రెండు ఇండ్లల్లో దాడులు నిర్వహించి బెల్లం పానకం ధ్వంసం చేయడమే కాకుండా పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్న భూక్యా లక్ష్మణ్‌కుమార్, భూక్యా గంగపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాటుసారా తయారు చేసినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. దాడుల్లో కానిస్టేబుల్స్ నవీన్, వీరన్న, శ్రీనివాస్, భిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్లతో మాట్లాడుతున్న పోలీసులు

ఇసుక లారీలను పట్టుకున్న పోలీసులు

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 5 : మండలంలోని మొర్రవానిగుడెం గ్రామ శివారులో ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న మూడు ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారు. వారి కథనం మేరకు వెంకటాపురం సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. కాగా, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న మూడు ఇసుక లారీలను పట్టుకొని వే బ్రిడ్జి వద్ద బరువును పరిశీలించారు. ఓవర్ లోడ్‌తో ఉన్నట్లు గుర్తించి లారీలను సీజ్ చేసి, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కవి సాయంత్రం ప్రధాన కార్యదర్శిగా మణి

కాటారం, ఏప్రిల్ 5: జన జాగృతి కళాసమితి అనుబంధ కవి సాయంత్రం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చింతకానికి చెందిన శ్రీ చెన్నకేశవ సారస్వత సమితి బాధ్యులు, కవి నిడిగొండ మణిని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు ముక్కెర సంపత్ కుమార్ శుక్రవారం ప్రకటించారు. తెలుగు భాషా వికాసం కోసం ఔత్సాహికుల్లో సాహిత్యాన్ని మరింత పెంపొందించడానికి కవి సాయంత్రం సమూహం పని చేస్తుందన్నారు.

భిక్షంరెడ్డి మృతి తీరని లోటు

గోవిందరావుపేట, ఏప్రిల్ 5 : సీపీఎం సీనియర్ నాయకుడు తుమ్మల భిక్షంరెడ్డి మృతి తీరని లోటని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. శుక్రవారం తీగల ఆగిరెడ్డి అధ్యక్షతన సంతాప సభను గోవిందరావుపేటలో నిర్వహించగా నాగయ్య హాజరై భిక్షంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్ట్ ప్రమాణాలకు అనుగుణంగా అనేక మంది సభ్యులు, కార్యకర్తలు, నాయకులను తీర్చి దిద్దారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, వెంకట్‌రెడ్డి, రంగయ్య, సాయిలు, సాంబశివ, రాజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటకృష్ణ, చిట్టిబాబు, రఘుపతి, వాసు, గఫూర్, తుమ్మల కృష్ణారెడ్డి, అనసూర్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wardens (Female)-4, Telecallers-2, Attractive Salary for deserved candidates. Contact: SUVIDYAA Jr. College, for girls, Nakkalagutta, HNK, Cont: 8885599155, 8885599166, NTW-323235

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253. NT-311882

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

PLOT FOR SALE

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-323036

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

కొబ్బరికాయ కొడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

జూకల్‌లో వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

- హాజరైన ఎమ్మెల్సీ సిరికొండ, ఎమ్మెల్యే సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, ఏప్రిల్ 5 : మండలంలోని జూకల్‌లో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో పోలోజు విజయలక్ష్మి-సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. చివరి రోజైన శుక్రవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, విశాఖపట్నం గాయత్రి పీఠాధిపతి లలితా గాయత్రి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ఇంత మంచి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినందుకు కమిటీ సభ్యులు, గ్రామస్తులను అభినందించారు. ప్రసన్న వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి వ్యవస్థాపకుడు రావుల సాయిరెడ్డి, ఎంపీటీసీ జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ మహేందర్, దొంతి రాంరెడ్డి, చాడ రాజిరెడ్డి, సూర రాజేశ్వర్‌రావు, నూనె రవీందర్, గుర్రం మహేందర్, తాటిపెల్లి సత్యనారాయణ, చాడ ఆనందరెడ్డి, కుసుంబా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ నిరసన దీక్ష

కృష్ణకాలనీ, ఏప్రిల్ 5 : కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జ నార్దన్ పటేల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఆలయానికి విరాళం

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 5: భూపాలపల్లి మండలం కమలాపూర్‌లో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్ రూ. 5,016 కమిటీ సభ్యులకు శుక్రవారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారు బుర్ర కుమారస్వామి గౌడ్, జేఏసీ నాయకులు నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, అశోక్, శంకర్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

మల్హార్ : కూలీలతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ముత్యాలు

కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలి

మల్హార్, ఏప్రిల్ 5 : ఎస్సీ, ఎస్టీ జాబ్‌కార్డు ఉన్న కూలీలకు ఎక్కువ రోజులు పనిదినాలు కల్పించాలని ఎన్ఐఆర్‌డీ ప్రొఫెసర్ డాక్టర్ ముత్యాలు అన్నారు. శుక్రవారం మల్హార్ మండలం నాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్డీ కో ఆర్డినేటర్ రఘు, జిల్లా కో ఆర్డినేటర్స్ నితిన్, నాగేంద్ర, ఏపీవో గిరి, హరీశ్, టెక్నికల్ అసిస్టెంట్ రమేశ్, శేఖర్, సీసీ వెంకట్, కార్యదర్శి రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ పాల్గొన్నారు.

'ఉపాధి'ని వినియోగించుకోవాలి

గణపురం : ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో నరేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బసవరాజుపల్లి చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 1నుంచి సగటు కూలీ రూ.300 పెంచామన్నారు. జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరూ వంద రోజులు పని చేయాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ఉదయం 6 నుంచి 9 గంటల వరకు సా యంత్రం 4 నుంచి 6 గంటల వరకు పనులు చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజు, టెక్నికల్ అసిస్టెంట్ నవ్య పాల్గొన్నారు.

రైతులను మోసం చేయడమే కాంగ్రెస్ ఎజెండా

- రైతు సత్యాగ్రహ దీక్షలో బీజేపీ నేతలు

కృష్ణకాలనీ/ ములుగు రూరల్, ఏప్రిల్ 5 : రైతులను మోసం చేయడమే కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకున్నదని బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర